# అక్రమంగా మట్టి తరలింపు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామం నుండి అక్రమంగా ఖమ్మంపల్లి గ్రామపంచాయతీలోని శుక్రవారంపల్లెలో కోర్టులో వివాదం ఉన్న భూమిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇంటి నిర్మాణానికి స్థలానికి మట్టిని తరలిస్తున్నట్టు గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై ఎంపీడీవో సురేష్ ని వివరణ కోరగా సదర్ వ్యక్తిని ఇంటిని మట్టి తరలింపు ఆపాలని చెప్పినట్టు ఇంటికి సంబంధించిన పర్మిషన్స్ డాక్యుమెంట్ తీసుకొని రావాలని చెప్పినట్టు ఆయన సూచించారు ఎలాంటి పర్మిషన్ లేకుంటే తగిన చర్యలు తీసుకున్నట్టు ఆయన హెచ్చరించారు.




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 25 డిసెంబర్, 2025 | పేజీలు :08




# ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కులు అందజేత

## రూ.9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకెపి, మెప్మా, పిఎసిఎస్, డిసిఎంఎస్ బాధ్యులకు పంపిణీ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పంపిణీ చేశారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 202324 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30 శాతం కమీషన్ రూ. 1,90,73,487, అలాగే రబీ సీజన్లో 2023 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100 శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం 2



# విద్యార్థులు బాగా చదువుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

## వ్యవసాయ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ కళాశాల పొలాసలో బుధవారం వ్యవసాయ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విలీనం సాంఘిక సంక్షేమ విద్యార్థులతో సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సంభాషించారు. ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సాంఘిక సంక్షేమ విద్యార్థులను చేర్చుకున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జనయ్యకి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. స్వప్న, సంజు 3వ సంవత్సరం, భాను శ్రీ 1వ సంవత్సరం విద్యార్థులు తమ అనుభవాలు అభిప్రాయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పంచుకున్నారని, రైతులకు సహాయం చేయడానికి విద్యార్థులు బాగా చదువుకునేలా ప్రేరేపించేలా కళాశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఐసిఎఆర్ గుర్తింపుతో సరైన విద్యను పొందే విశ్వవిద్యాలయ వ్యవస్థలో విద్యార్థులను చేర్చినందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విశ్వవిద్యాలయ అధికారులను మరియు ప్రభుత్వాన్ని అభినందించారు. విశ్వవిద్యాలయం ప్రారంభించిన రైతు ముంగిట్లో శ్రాస్త్రవేతలు కార్యక్రమాన్ని అభినందించారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని వారికోరారు. ప్రొఫెసర్ అల్దాస్ జనయ్య మాట్లాడుతూ గతంలోని నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో వ్యవసాయ కళాశాలల స్థాపన మరియు స్థాపనకు ప్రభుత్వం అందించిన మద్దతు తరువాయి 2లో..

## గ్రామాల అభివృద్ధిలో సెక్రెటరీలదే క్రియాశీలక పాత్ర

అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



2

## మురుగు నీటితో.. రోగాల బారిన పడుతున్న ప్రజలు



2

## రహదారి సమస్య పరిష్కారానికి సర్పంచుల చొరవ



3

## విద్యార్థులు బాగా చదువుకునేలా ఉపాధ్యాయులు కృషి

(మొదటి పేజీ తరువాయి)

గురించి వివరించారు. ప్రతి కళాశాలకు సుమారు 123 కోట్లు మంజూరు చేశారని ఈ సందర్భంగా ప్రొఫెసర్ అల్లాస్ జనయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ జానయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య, డీన్ జాన్సీ రాణి, అసోసియేట్ డీన్ భారతి నారా యణన్ భట్, ఏడిఆర్ హరీష్ కుమార్ శర్మ, ఉపాధ్యాయులు, పొలస సర్పంచ్ శంక రయ్య, నాయకులు అడువల లక్ష్మణ్, కట్ట రాజేందర్, చెట్పల్లి సుధాకర్, బొలిశెట్టి గంగారెడ్డి, జైరాం సురేష్, అంకం సతీష్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, ములసపు మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌ను సన్మానించిన మాజీ ఎంపిపి



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్ ను బుధవారం మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం సర్పంచ్ బద్దం గోపి ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్ తో పాటు 6 వార్డు మెంబర్ రాకేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, నాయకులు జెడి సుమన్, మార్వాక రమేష్ పాల్గొన్నారు.

## బస్టాప్ ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్‌కు వినతి



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ బద్దం గోపి ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ బుధ వారం మెట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ దేవ రాజును కలిసి రెండు కాలనీల వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని డబల్ బెడ్ రూముల సమీపంలో గల హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద, కొత్తూరు వెళ్లే రోడ్డు మార్గంలోని వడ్డెర కాలనీ ప్రాథమిక స్కూలు వద్ద బస్ స్టాప్ లేకపోవడంతో రెండు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రెండు చోట్ల బస్ స్టాప్ లు ఏర్పాటు చేసినట్లయితే వారి ఇబ్బందులు తొలగించి నట్లు అవుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ ని కలిసి సమస్యను వివరించి వినతి పత్రం అందజేసినట్లు సర్పంచ్ గోపి పేర్కొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



ప్రజాపక్షం/ధర్మపురి : ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో ఈనెల 30న జరుగ నున్న ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకల ఏర్పాట్లకై బుధ వారం అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, పాల కమండలి అధ్యక్షులు జక్కు రవీందర్,జగిత్యాల జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.హరిణి, సీఐ ఎలపాటి రాం నర్సింహా రెడ్డి, ఎస్సై జి.మహేష్, తహశీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్న ఈ సమావే శంలో భక్తులకు కావాల్సిన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చిం చారు. ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే ముక్కోటి వేడుకలలో ప్రముఖులు, భారీగా వచ్చే భక్తులకు అసౌ కర్యం కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల నేపథ్యంలో అధికారులు చర్యలు చేపట్టారు. ఆలయ పూర్వ ఆచార సంప్రదాయం ప్రకారం పూజాకార్యక్రమాలు నిర్వ హించడం, ఉత్తర ద్వారా దర్శనం, ప్రత్యేక, సాధారణ క్యూలైన్లు, పోలీసు బందోబస్తు, గోదావరి నది తీరంలో పారిశుధ్య ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు. ఆల య పరిసరాలను అధికారులు పరిశీలించారు. ఆలయ పాలక మండలి సభ్యులు నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయి కిరణ్, స్తంభంకాడి గణేష్, మున్సిపల్ మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఆలయ సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం, వడ్డెర కాలనీలో రేషన్ బియ్యం అందించే ఏర్పాట్లు చేయాలని వినతి



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం కేంద్రంలోని వడ్డెర కాలనీ, డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో నివాసం ఉంటున్న ప్రజలకు రేషన్ బియ్యం అందించే ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి,పిట్టల వంశీ తహ సిల్దార్ వరప్రసాద్ ను బుధవారం కలిసి వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర కాలని, డబుల్ బెడ్ రూములు మండల కేంద్రానికి సుమారుగా రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దీంతో వారికి ప్రతి నెల రేషన్ బియ్యం తీసుకోవడానికి గ్రామంలోకి వెళ్లి తెచ్చుకోవాలంటే నానా అవస్థలు పడుతున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెల రేషన్ బియ్యా న్ని అక్కడే అందించే ఏర్పాట్లు చేయాలని రెండు కాలనీల ప్రజలతో కలిసి వారి ఇబ్బందులను తహసిల్దార్ వరప్రసాద్ కు వివరించి వినతి పత్రం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి, పిట్టల వంశీ తెలి పారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వార్డు మెంబర్ ముక్కెర గోపాల్, కాలనీవాసులు విక్రమ్ సంజయ్, శ్రీను, బాబా ఆనంద్, నవీన్, సాజిత్, సమీర్, ఉదయ్, ప్రవీణ్, తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సెక్రెటరీలదే క్రియాశీలక పాత్ర

ప్రజాపక్షం/బోధన్ : పల్లెల అభివృద్ధిలో పంచాయతీ కార్య దర్శులు క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి సూచిం చారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్‌లో బుధవారం నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శుల పనితీరు, విధులు, బాధ్యతల నిర్వహణపై సమీక్ష సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లా డుతూ.. పల్లెల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగు ణంగా పల్లెల ప్రగతి కోసం కార్యదర్శులు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, గ్రామ పంచాయతీకి సరిపడా నిధులు సమకూర్చుకున్నప్పుడే ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా మౌళిక సదుపాయాలు, అభివృద్ధి పనులు చేపట్టేం దుకు అవకాశం ఉంటుందన్నారు. సుదీర్ఘకాలం నుంచి పన్నులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి, నిబంధన లకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పన్ను వసూళ్లలో వెనుకబడి ఉన్న గ్రామ పంచాయతీల కార్యద ర్శులకు నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని, డీపీఓను ఆదేశించారు. ప్రతి పల్లెల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యదర్శులు పనిచేయాలన్నారు. వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మురుగు కాల్వలు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడంపై ప్రత్యేక దృష్టి సారించా లని సూచించారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లా డుతూ.. సమీక్షకు హాజరు కాని కార్యదర్శుల గురించి వాకబు చేశారు. ముందస్తు అనుమతి లేకుండా సమీక్షకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని డీపీఓను ఆదే శించారు. పన్ను వసూళ్ల వివరాలను వెంటవెంటనే ఆన్‌లై న్‌లో పొందుపర్చాలని అన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవమని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, బోధన్ డీఎల్‌పీఓ నాగరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# మురుగు నీటితో.. రోగాల బారిన పడుతున్న ప్రజలు

ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామంలో మురుగు నీటి సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పెంబి మండల కేంద్రానికి సత్తనపల్లి మీదుగా వెళ్లే ప్రధాన రహదారి వెంట మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు బెడద పెరిగి,పలు రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం దిశగా ఎలాంటి చర్యలు చేపట్ట లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇళ్ల మధ్యలోనే మురుగు నీరు నిలవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు జ్వరాలు, చర్మ వ్యాధులు, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఖానాపూర్ నుండి పెంబి మండల కేంద్రానికి ప్రతిరోజు వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే ప్రతి వర్షాకాలంలో వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు కూడా రోడ్డుపై నిలిచిపోవడంతో ప్రయాణికులతో పాటు స్థానికు లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరు ఒకే చోట నిలిచి పోతుండటమే ఈ సమస్యకు ప్రధాన కారణమని గ్రామస్తులు చెబుతు న్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రహదారి పక్కన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి, మంచిర్యాల్‌నిర్మల్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్రధాన మురుగు కాలువకు అనుసంధానం చేయాలని గ్రామ ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సత్తనపల్లి గ్రామంలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉప సర్పంచ్‌కు ఉపాధ్యాయుల సన్మానం



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూరు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశా లలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యా యుల బృందం కేశపూర్ ఉప సర్పంచ్ భాజనోల్ల శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీధర్ మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధికి తోడ్పాటు అందించడంతోపాటు సహాయ సహకారాలు అందిస్తానని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హత్యాకాండపై నిరసన



ప్రజాపక్షం/ధర్మపురి : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హత్యాకాండను నిరసిస్తూ బుధవారం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్ట ణంలో ఎబివిపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆ దేశ దిష్టిబొ మ్మను దగ్ధం చేశారు. బంగ్లాదేశ్ లో జిహాదీ మూకలు దీప్ చంద్ర దాస్ అనే హిందువును అత్యంత పాశవికంగా హింసించి చంపి దహనం చేయడం దారుణమన్నారు.బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందువులకు రక్షణ కల్పించే చర్యలు వెంటనే తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో విశ్వహిందూ పరి షత్,భజరంగ్ దళ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ



ప్రజాపక్షం/చందుర్తి : మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో బుధ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని చందుర్తి గ్రామ నూతన సర్పంచ్ పులి సత్యం గౌడ్ మూగ జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకల పశువైద్య శిబిరాలను జీవాల యజమానులు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో విడతల వారి పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని మండల పశువైద్య అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ మర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒకు ఘన సన్మానం



ప్రజాపక్షం/మల్లాపూర్ : ఇటీవలే నూతనంగా ఎన్నికైన పలువురు సర్పం చులు మండల కేంద్రంలోని తాసి ల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రమేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీకాంత్‌లను బుధ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారి కార్యాల యాల్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అధికారులు అభినందించి కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్, రేగుంట సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, నడి కూడా సర్పంచ్ తూర్పు సమత రాజేష్ తది తరులున్నారు.

# రహదారి సమస్య పరిష్కారానికి సర్పంచుల చొరవ

**ప్రజాపక్షం/రెబ్బెన :** నంబాల రైల్వే గేట్ నుండి నంబాల వెళ్లే దారిలో నెలకొన్న రహదారి సమస్య పరిష్కారానికి నంబాల సర్పంచ్ రత్నం లక్ష్మి నీలయ్య, గంగాపూర్ సర్పంచ్ వెంకటేశం చారి నడుం బిగించారు. దాదాపు 600 మీటర్ల మేర రహదారి ఇరువైపులా ముళ్ళ చెట్లు పెరిగి గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జెసిబి, ట్రాక్టర్ ద్వారా ముళ్ల పొదలు తొలగింపు పనులు చేపట్టారు. రెండు మూడు రోజుల్లో గుంతల్లో కాంక్రీట్ వేసి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచులు తెలిపారు. రైల్వే గేట్ సమస్య తీవ్రంగా ఉన్నందున రాజకీయాలకు అతీతంగా గేట్ ఇవతలి వైపున ఉన్న సర్పంచులతో సమన్వయం చేసుకుని త్వరలోనే రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కోసం ఎంఎల్‌ఏ, ఎంపి, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచులను ప్రజలు, ఆటో డ్రైవర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పల్లె ప్రకాష్ రావు, మాజీ ఎంపిటిసి సభ్యులు కోవూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ పొగిడి విజయ్, వార్డు సభ్యులు బక్క ఆనంద్, వెంకటి, సీనియర్ నాయకులు సిద్దెంకి సత్తయ్య, కుందారపు నాగేష్, పూదరి సత్తయ్య, గాంధర్ల శంకర్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పిజిటి సస్పెన్షన్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** మానకొండూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల పిజిటిగా విధులు నిర్వహిస్తున్న గోలి జగన్నాథంను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించిన జగన్నాథం పై పలు ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఇన్చార్జి ప్రిన్సిపల్ విధులు నుండి తొలగించారు. ఆరోపణలపై విచారణ అనంతరం ఉపాధ్యాయులిపై వేధింపులకు పాల్పడినందున సస్పెన్స్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండల కేంద్రంలోని గీతా విద్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మేరీమాత, శాంటాక్లాస్ వేషధారణలతో అందరినీ అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ లింగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి కరుణ ప్రేమతో జీవించాలన్నారు. యేసు క్రీస్తు జీవనగమనం నేటి ప్రపంచంలో ఆచరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చొప్పదండి పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం చిన్నారులు ఆటపాటలు, నృత్యాలతో, వివిధ వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , స్కూల్ కరెస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పిల్లలకు క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరిస్తూ యేసు బోధించిన శాంతి, ప్రేమ, కరుణను ఆచరిస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని హౌస్సేనీపురాలోని 32వ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సుడా డైరెక్టర్ షేక్ యూసుఫ్ డివిజన్ కార్యాలయాన్ని బుధవారం నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తో కలసి మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోండి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్
### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/కరీంనగర్ :** ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంగళవారం కరీంనగర్ సి.ఎస్.ఐ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సంబంధిత అధికారులు మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను, వారు పాల్గొనడాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదని ఇటీవల జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో (7వ వార్డు) ఆయన నియోజకవర్గం పరిధి అయినప్పటికీ కార్యక్రమ అంశాలు అధికారిక ఫోటోలు, సమాచారంలో పొందుపరచలేదని గుర్తు చేశారు. ఒక దళిత ప్రజాప్రతినిధిని విస్మరించడం వల్ల ప్రజల్లో అయోమయం ఏర్పడుతోందని, అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకొని ఇలా వ్యవహరిస్తున్నారా.. అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి అనిల్, జీడి రమేష్, సముద్రాల లక్ష్మణ్, జుంజుపల్లి వివేక్, గొట్టె బాబు, కనకం విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జీవోను సవరించాలి

### 27న జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాలు
### టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా

**ప్రజాపక్షం/వేములవాడటౌన్ :** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ ప్రారంభంలో వివిధ కారణాలవల్ల ఇటీవల మరణించిన జర్నలిస్టులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని, మీడియా అకాడమీను డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 252 ద్వారా జర్నలిస్టులకు తీరని నష్టం వాటిల్లుతుందని వెంటనే ప్రభుత్వం జీవో ను సవరించాలని కోరారు. లేనియెడల ఈనెల 27న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులను ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం అల్లం నారాయణ నేతృత్వంలోని టీయూడబ్ల్యూజే సంఘం ఎల్లప్పుడూ పోరాటం చేసిందనీ, రాబోయే రోజుల్లో జర్నలిస్టుల పక్షాన ఉద్యమాలు చేస్తుందని భరోసా ఇచ్చారు. యూనియన్ సభ్యులకు టియుడబ్ల్యూజే హెచ్ 143 ఐడి కార్డులను అందజేశారు. మండలాల వారిగా సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమం, హక్కుల సాధన కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టెంజు అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అజీమ్ లతోపాటు జిల్లా కార్యవర్గం సభ్యులు, ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజు, గుర్రాల మోహన్, శ్రీనివాస్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
### రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఘనంగా వైట్ కోట్ సెర్మనీ



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లు అందజేసి అభినందించారు. విద్యార్థుల వద్దకు వెళ్లి వారి ఆసక్తులు, భవిష్యత్ లక్ష్యాన్ని తెలుసుకొని వారితో చర్చించారు. వైద్య కళాశాలలో ఉన్న ఖాళీల భర్తీకి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులకు సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు ఉందని వివరించారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని, జాతీయ స్థాయిలో జిల్లా కళాశాలకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి అంశాన్ని నేర్చుకోవాలని, భవిష్యత్‌లో ఉన్నత వైద్యులుగా గుర్తింపు పొందాలన్నారు. తాము ఎంచుకున్న విభాగంలో మంచి డాక్టర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్, సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు పాల్గొన్నారు.

# పండుగలా క్రిస్మస్ వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ :** నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా యేసు క్రీస్తు జననంపై చేసిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. కొందరు విద్యార్థులు క్రిస్మస్ తా(శాంతాక్లాజ్) వేషధారణ లో పిల్లలకు, ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్స్, చాక్లెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా.ఈ.ప్రసాదరావు తల్లితండ్రులకు, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**ప్రజాపక్షం/కరీంనగర్ :** అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, ఆప్యాయతకు నిర్వచనమని, సంతోషానికి ప్రతీక అని ఆయన గుర్తు చేశారు. క్రైస్తవులు పండుగ రోజు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని, ఇళ్లను, చర్చిలను విద్యుత్ దీపాలతో చాలా అందంగా అలంకరించుకుంటారని, బంధుమిత్రులతో ఈ పండుగను సైతం చాలా రెట్టింపు ఉత్సాహంతో జరుపుకోవడమే కాకుండా పండగలో ఉన్నమాధుర్యాన్ని ఇతరులకు తెలియజేస్తారన్నారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, ఆప్యాయత, ఐక్యత, విధేయత, అనురాగం వంటి గుణాలన్నింటిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి సర్వే క్యాంపెయిన్ పరిశీలించిన ఏడిఎంహెచ్‌వో



**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (లెప్రసీ) డా.సుధా రాజేంద్ర, క్షయ నివారణాధికారి డా.రవీందర్‌రెడ్డిలు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డా.సుధా రాజేంద్ర ప్రస్తుతం జరుగుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్‌ను పరిశీలించారు. సర్వే పటిష్టంగా చేయాలని సూచించారు. కుష్టువ్యాధి కలవారిని గుర్తించాలని సూచిస్తూ రికార్డులను పరిశీలించారు. డాక్టర్ రవీందర్‌రెడ్డి టిబి కేసులను పరిశీలిస్తూ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డా.రవీందర్‌రెడ్డి , చొప్పదండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకీర్తన, డాక్టర్ సురేందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.వెంకటస్వామి, హెల్త్ సూపర్‌వైజర్ జి.శ్రీదేవి, ఆశా కార్యకర్త వనజ, తదితరులున్నారు.

# నట్టల నివారణ మందు పంపిణీ

**ప్రజాపక్షం/గంగాధర :** గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గంగాధర మండలం ర్యాలపల్లి సర్పంచ్ దాసరి అనసూర్య ఒదెలు అన్నారు. బుధవారం ర్యాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కుర్మపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది గొర్రెలకు నట్టల నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు యజమానులు నట్టల నివారణ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అట్ల రాజిరెడ్డి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పైప్‌లైన్‌కు మరమ్మతులు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదం బండ గ్రామపంచాయతీ పరిధిలోని ఐదో వార్డు హనుమాన్ ఆలయం ముందు ఉన్న రక్షిత మంచినీటి పైప్లైన్ ఎన్నో రోజులుగా చెడిపో వడంతో బుధవారం సర్పంచ్ బియ్యని శివ కుమార్ స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందిచే పైపులైనుకు మరమ్మతులు చేసి యధావిధిగా తాగునీరు సరఫరా చేసినట్లు సర్పంచ్ శివకుమార్ తెలిపారు. ఆయన వెంట వార్డు సభ్యులు ఉన్నారు.

## డిసెంబర్ 30న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్‌లో ఉద్యోగాలు కల్పించుటకు డిసెంబర్ 30న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థ, హైదరాబాద్‌లో ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ మొత్తం 100 పోస్టులు ఖాళీగా ఉన్నా యని, ఫార్మసిస్ట్, ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు బీ ఫార్మసీ ,ఎం ఫార్మసీ లేదా ఫార్మసీ డిప్లమా చేసినవారు, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైన్ అసోసియేట్ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 35 లోపు ఉండాలని, తెలిపారు. ఆసక్తి ఉన్న వారు డిసెంబర్ 30న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో రూమ్. నెం.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్ద కాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు8985336947, 8121262441 ఫోన్ నెంబర్‌లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధికల్పనాధికారి ఎం.రాజశేఖర్ ఆ ప్రకట నలో తెలిపారు.

### నిరుపేద గిరిజనుడి చికిత్స కోసం..

## రూ.2లక్షల 50వేల ఎల్‌ఓసి అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మంథని మండలం బట్టు పల్లి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన పోలం మల్లేష్ కి రూ 2,50,000 విలువ గల ఎల్ఓసి చెక్కును మంజూరు చేసి ఇప్పించారు.పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మండలంలోని మంథని మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన పోలం మల్లేష్ కి అనారోగ్య వైద్య చికి త్సకు సంబంధించిన ( 2,50,000 ఎల్ఓసి) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరి గింది.చికిత్స కోసం 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్య వాదాలు తెలిపారు.

# మల్లేష్ కుటుంబానికి ఎమ్మెల్యే న్యాయం చేయాలి

### అఖిలపక్ష జెఎసి డిమాండ్

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జెఎసి ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన స్థానిక అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో అఖిలపక్ష జెఎసి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలో జరుగు తున్న అక్రమ కుల్చివేతలు చిరు వ్యాపారుల దుకాణాల కుల్చివేతలపై చర్చించారు.చిరువ్యాపారులకు నూత నంగా నిర్మాణం చేస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకణాలు ఉచితంగా ఇవ్వాలని, ఇటీవల గోదావరిఖని పట్ట ణంలో దారి మైసమ్మ గుడులను కూల్చిన అధికారులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, హెచ్.ఎం.ఎస్ యూనియన్ నాయకులు తోటవేణు, బిజెపి మేరుగు హన్మంత్ గౌడ్, కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేష్, న్యూ ఇండియా పార్టీ నాయ కులు జే.వి. రాజు, వేముల అశోక్, ఐఎఫ్‌టియు నాయకులు కృష్ణ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు తోకలరమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వచర్ల కృష్ణ వేణి, గాధం విజయ, జనగామ కవిత, సరో జినీ, బుర్రి వెంకటేష్, రమ్యయాదవ్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామక్రిష్ణ, చింటూ పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి సేవా సమితి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగ తులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సేవా అధ్యక్షురాలు అలి వేణి సుధాకరరావు అన్నారు. బుధవారం సెంటినరీ కాలనీ లోని సేవా భవన్ నందు టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, మొదలగు విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాక రరావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. విశిష్ట అతి థిగా వెంకటలక్ష్మి నాగేశ్వర రావు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్య క్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ,సేవా సభ్యులు, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఒ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా సయ్యద్ ముజివుద్దీన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఎస్ఐఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా సయ్యద్ ముజీవుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎస్ ఐ ఓ నిర్వాహకులు తెలిపారు. బుధవారం రోజున తెలంగాణ రాష్ట్రం, స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా ఎన్నికలను నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎస్ఐఒ రాజ్యాంగం ప్రకారం, స్పష్టంగా నిర్వచించబడిన రాజ్యాంగ లక్షణాల ఆధారంగా నాయకత్వం అప్పగించబ డుతుందనీ, వీటిలో ఇస్లామిక్ జ్ఞానం, దైవ స్పృహ, వ్యవహా రాలలో వివేకం, లోతైన అవగాహన మరియు అభిప్రా యంలో దృఢత్వం, రాజ్యాంగానికి కఠినంగా కట్టుబడి ఉండటం, అల్లాహ్ మార్గంలో స్థిరత్వం మరియు చురుకైన ప్రయత్నం మరియు సంస్థాగత నైపుణ్యాలు ఉన్నాయనీ తెలిపారు. నాయకత్వం ఒక పవిత్రమైన నమ్మకంగా ఉండేలా చూసుకోవడానికి ఎన్నికైన నూతన అధ్యక్షుడు కట్టుబడి ఉండాలని అన్నారు. అనంతరం సయ్యద్ ముజి వుద్దీన్ ఎస్ఐఒ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన సయ్యద్ ముజీవుద్దీన్ మాట్లాడుతూ నేను 2019 నుండి ఎస్ఐఒతో అనుబంధం ఉన్నదని, గతంలో ఫారిన్ యూనిట్ ప్రెసిడెంట్, ఐసిఎ ఆర్గ నైజర్, పిఆర్ మరియు మీడియా సెక్రటరీగా సంస్థకు సేవ లందించానని, ఎస్ఐఒ పెద్దపల్లి వారి అంకితభావ సేవ లకు నిష్క్రమించే నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఖురాన్, పవిత్ర ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క సున్నత్ మార్గదర్శకత్వంలో విద్యార్థుల మేధో, నైతిక మరియు సామాజిక అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.

## పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులకు సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పిఎసిఎస్ పాలకవర్గాన్ని ప్రభుత్వం రద్దు చేసిన క్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో వైస్ చైర్మన్, డైరెక్టర్‌లను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సన్మానించారు. బుధవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులను ఆయన అభినిందించి శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమాల్లో బాగస్వాములుగా విజయవంతం చేసినందుకు వారిని ఆయన అభినందించారు.

# అభివృద్ధి అంటే పేదవాడి ఇండ్లు కూల్చివేతేనా?

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** అభివృద్ధి అంటే ప్రజల ఇండ్లను కూలగొట్టడమేనా, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆడబిడ్డ ఉస్లు తాగుతుందని, మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు వ్యాల హరీష్‌రెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అక్రమంగా కూల్చివేత జరిగిన బాధిత సిరి శెట్టి జయసుధ మల్లేష్ కుటుంబాన్ని బుధవారం పరా మర్శించి వారు చేస్తున్న శాంతియుత నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని, రామ గుండంలో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు అనధికార నిర్ణయాలతో రామగుండం పేరు ప్రతిష్టలు మసకబారా యని, రౌడీ రాజ్యం చేస్తూ ప్రజా పాలన చేస్తున్నామని ఎమ్మెల్యే తన అనుచరులు గొప్పలు చెప్పుకుంటున్నారని పేద ప్రజల ఇల్లు కూల్చి అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలను నాయకులను ప్రతిపక్ష పార్టీలను తిట్టిపోస్తే అభివృద్ధి ప్రజా పాలన కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్లు రత్నాకర్, బొబ్బిలి సతీష్,బక్కీ కిషన్,రమణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్య మకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతి నిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు మెరుగు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ ఆకుల భూమయ్యకు ఉద్యమ జోహార్లు

### నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్ని కుడు కామ్రేడ్ ఆకుల భూమయ్య 12వ వర్ధంతిని పెద్దపెల్లి జిల్లా అమరవీరుల స్తూపం, కాచాపూర్ గ్రామంలో ఘనంగా నివాళుల ర్పించినట్టు తెలంగాణ ప్రజాఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్య దర్శి మాధన కుమారస్వామిలు తెలిపారు. రాష్ట్రంలో ఆరు గ్యారంలు, ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పరిరక్షణ హామీగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా సమస్యలను పరిష్కరించా లని, ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా ప్రజలు, ప్రజాస్వా మిక వాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, విద్యార్థి, యువ జన నాయకులు ఉద్యమించాలని అదే అమరుడు భూమయ్యకు నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులిపాక రవీం దర్,గాండ్ల మల్లేశం, కె.రాజు, బి.సుధాకర్, ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, బాలసాని రాజయ్య, నారా వినోద్, రెడ్డి రాజుల సంపత్, బండి శంకర్, పార్వతి, సతీష్, నరేష్ పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎం దంపతులకు ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి :** సెంటనరీ కాలనీలో బుధవారం సేవా భవన్ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామ గుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావులను సేవా కార్యదర్శి ఉమా దేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ, ఇతర సభ్యులు ఘనంగా సన్మానించారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, పర్సనల్ విభాగధిపతి బి.సుద ర్శనం, డివై పిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ రాజేశం, సేవా సభ్యులు మల్లేశ్వరి, సుజాత, రాణి, స్వర్ణ లత, సుధ, అశ్విని, అస్మా తోపాటు ఇతర సభ్యులు, పాల్గొన్నారు.

## 'గాయత్రి'లో క్రిస్మస్ సంబరాలు

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజా పక్షం/పెద్దపల్లి టౌన్ :** గాయత్రి విద్యానికేతన్‌లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ ప్రత్యే కత, విశిష్టతలను ఉపాధ్యాయిని సోమిని పిల్లలకు వివరించారు. పిల్లలచే వివిధ నృత్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు యేసు ప్రభువు జననం, ఆయన బాల్యం మరియు క్రిస్మస్ వేడుకల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ , కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## పెడింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజనం కార్మికుల

# బిల్లులు,వేతనాలు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :** తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల పెండింగ్ బిల్లులను,వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,అనంతరం కలెక్టర్ ఏఓ,డి. ఈ.ఓలకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం మెస్ చార్జీలు,కోడి గ్రుడ్ల బిల్లులు,గత ప్రభుత్వం లో చేపట్టిన అల్పాహారం బిల్లులు తక్షణమే చెల్లించాలని,రాగిజావ కు అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.మార్కెట్ ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు పెంచాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడం తో అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలియడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మధ్యాహ్న భోజన్న కార్మికుల కు నెలకు 10,000 రూపాయలు ఇస్తానన్న వేతనం వెంటనే అమలు చేయాలని ఇతర డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.సమస్య పరిష్కారం గాని ఎడల 2026 జనవరి నెలలో వంటలు బంద్ చేస్తాం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బోడు.గోదావరి,జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ రాజేశ్వరి,లక్ష్మి ,జిల్లా సహాయ కార్యదర్శిలు సిహెచ్ లక్ష్మి , సునీత,మంగా నాయకులు, మంజుల, గంగామణి,రాజేశ్వరి,పద్మ,ఆశవ్వ,తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నుండి పండరిపూర్ వెళ్లిన బస్సు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి గురుద్వార, పండరిపూర్,తుల్జాభావని పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు వెళ్తున్నట్లు డిపోమేనేజర్ కే.పండరి తెలిపారు.ఈ బస్సు నిర్మల్ నుండి మధ్యాహ్నం ఒంటి గం.కు బయలుదేరి నాందేడ్ లోని గురుద్వర్ చేరుకొని, తెల్లవారి జామునన పండరిపూర్ కు చేరుకుంటుందని,అక్కడ విట్టలెష్వరుని దర్శించుకొని అదేరోజు తుల్జభవాని ఆమ్మవారిని దర్శిచుకొని సాయంత్రం బయలుదేని మరుసటి రోజు నిర్మల్ చేరుకుంటుందని ఈ ప్రయాణం రెండు రోజుల యాత్ర అని తెలిపారు.అలాగే జనవరి 1వ తేదీ రోజు నిర్మల్ నుండి శబరిమలకు ఆరు రోజుల ప్రయాణంతో బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని అయ్యప్ప భక్తులు సద్వినియోగ పరుచుకొని ఆన్లైన్‌లో కాని నిర్మల్ బస్టాండ్ లో గాని టికెట్లు బుక్ చేసుకోవచ్చని డిపోమేనేజర్ సూచించారు.

## నకిలీ అసిస్మెంట్‌లను అరికట్టాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో రోజురోజుకు అక్రమ అసిస్మెంట్ లు పెరుగుతున్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసాక్ అలీ అన్నారు.బుధవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ పట్టణ నడి బొడ్డున ఉన్న ఎన్టిఆర్ మినీ స్టేడియంలో ఇటీవల ఓ అసిస్మెంట్ జరిగింది. ఈ వ్యవహారంలో పెద్దల హస్తం,ప్రమేయం లేనిదే అసిస్మెంట్ జరగదని పేర్కొన్నారు. దానికి సంబందించిన అధారాలను రాష్ట్ర స్థాయి పై అధికారులకు పంపామని తెలిపారు.ఇందులో ప్రమేయం ఉన్న అధికారులు,నాయకుల పై విజిలెన్స్ విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఓటర్ల జాబితా సవరణలపై ఎమ్మార్వో సమావేశం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం లోని రైతు వేదికలో అంగన్వాడి సిబ్బందితో జిపి ఓస్ తో బి ఎల్ ఓ ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో భోజన్న మాట్లాడుతూ నూతనంగా వచ్చిన కోడండ్లది వారి ఊరు వివరాలు భర్తపేరు వివరాలు సేకరించాలని ఓటర్ జాబితాలో మరనించిన వారి వివరాలను తొలగించాలని ఒక కుటుంబంలో వేరే వారి ఫోటో ఉంటే తొలగించాలని మరిన్ని వివరాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటి రవీందర్ ఆపరేటర్ పోశెట్టి పాల్గొన్నారు.

## మాడేగాం ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని జిల్లా మాధ్యమిక విధ్యాధికారి ఆకస్మిక తనిఖీ




**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో మాడేగాం గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని బుధవారం జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గత మూడు రోజులుగా సాగుతున్న ఈ శిబిరంలో విద్యార్థులు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని,ఇందుకు జాతీయ సేవా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కృష్ణ, జయశ్రీ, అనిల్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపిఓను సన్మానించిన పాలకవర్గం

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు బుధవారం మండంలోని ఎర్వ చింతల్ గ్రామ పంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు(పాలకవర్గం) కలిసి ఎంపీవో రత్నాకర్ రావును శాలువాతో సన్మానించారు. ఎంపీవో నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపి మాట్లాడారు.నూతన పాలకవర్గం పారిశుధ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజలనుంచి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలనిన కోరారు. అనంతరం పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హనుమంత్, సాగర్, సర్పంచ్ బండారి పుష్ప రవీందర్, ఉప సర్పంచ్ విజయ్ ఫకీర్ సింగ్,వార్డు సభ్యులు బి.రమరవి, వెంకటేష్, ప్రసాద్, రాజేందర్, కమల, అశ్విని, ఏడబ్ల్యా కవిత, శారద, లత తదితరులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్.యు రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జనవరి 5,6,7 తేదీలలో వరంగల్ లో జరిగే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వి శ్రీకాంత్ జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్ కోరారు.

జిల్లా కేంద్రంలోని ఆల్ ఫోర్స్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో జనవరి 5,6,7 తేదీలలో వరంగల్లో జరిగే పి.డి.ఎస్.యు 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ కాలేజీలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని,స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న జూనియర్ కాలేజీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

తక్షణమే సంబంధిత అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ కాలేజీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముకేశ్,రాంచరణ్ తేజ్, వర్షిణి, రాజేష్, ఉస్మాన్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి పూర్వ విద్యార్థికి అరకోటి వేతనం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** వాసవి హై స్కూల్‌నిర్మల్ లో విద్యనభ్యసించిన చందన ఐఐటీ అస్సాం (గువాహటి)లో బీటెక్ పూర్తి చేస్తూ క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా బెంగళూరులోని అడొబ్ కంపెనీలో రూ.53 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగం సాధించి పాఠశాలకు గర్వ కారణంగా నిలిచింది.ఆమె ఈ స్థాయికి చేరుకోవడంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం,ఉపాధ్యాయుల మార్గదర్శకం కీలక పాత్ర పోషించాయి.ఈ సందర్భంగా కరస్పాండెంట్ పోతారెడ్డి,సెక్రటరీ జగదీశ్ రెడ్డి,ప్రిన్సిపాల్ రాజ్ కుమార్,శ్రీనివాస్ శెట్టి,ఉపాధ్యాయులు సతీష్,చందనను హృదయపూర్వకంగా అభినందించారు.



## సర్పంచ్ ఇమ్రాన్‌ను సన్మానించిన ఏక్తా సొసైటీ జిల్లా అధ్యక్షులు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ ముస్లిం ఏక్తా సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇమ్రాన్ మాదాపూర్ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది.సొసైటీ సభ్యులు ఇమ్రాన్ సర్పంచ్ గా ఎన్నికైనందుకు సొసైటీ సభ్యులు ఇమ్రాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.సొసైటీ సభ్యులు తొలి అడుగులో సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో మున్సిపల్ కలలో కూడా కౌన్సిలర్లుగా సొసైటీ తరపు నుంచి రావాలని అధ్యక్షుడు షేక్ ముజాహిద్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం ఉపాధ్యక్షుడు సాజీద్,ప్రధాన కార్యదర్శి అల్మాస్ ఖాన్,అఫ్రోచ్ పాషా ఖాన్, మొయిజ్, ఫజిల్ హాష్మి,సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీని కలిసిన టియుటిఎఫ్ నేతలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కరీంనగర్‌ఆదిలాబాద్‌నిజామాబాద్‌మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని నిర్మల్ వచ్చిన సందర్భంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.పట్టభద్రులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు శాసనమండలిలో వినిపించాలని వీరిని కోరారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎ.మురళీమనోహర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు తోడిశెట్టి రవికాంత్ పాల్గొన్నారు.

## సర్పంచ్ పెట్టం రాధ చంద్రశేఖర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలం రంగపేట సర్పంచ్ పెట్టం రాధ చంద్రశేఖర్ లను బుధవారం పలు శాఖల మండల అధికారులు సన్మానించారు.ఐకేపీ ఏపీఎం మల్లేష్,సీసీ శ్యామల,యూనియన్ బ్యాంక్ అధికారి రంజిత్,తపాలా శాఖ పోస్ట్‌మెన్,బీపీఎంలు కలిసి సర్పంచ్ పెట్టం రాధ చంద్రశేఖర్ లను పంచాయతీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొత్త గ్రామ పంచాయతీని అన్ని రాంగాల్లో అభివృద్ధి పరిచేందుకు అధికారుల సమన్వయం ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో విఓఏ శ్వేత,పెట్టం సుధాకర్ వార్డ్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పెండల్ధారిలో అటవీ కార్చిచ్చుపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లోని అటవీ సరిహద్దు గిరిజన గ్రామమైన పెండల్ధారిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ కార్చిచ్చు,అటవీ సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కౌట్ల బీట్,సారంగాపూర్ వెస్ట్ సెక్షన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో అటవీ సంపదను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతతో పాటు అటవీ సంరక్షణ మన బాధ్యత గురించి గ్రామస్తులకు వివరించారు. అటవీ సంరక్షణలో గిరిజనుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.అనంతరం గ్రామస్తులకు అటవీ శాఖ తరపున దుప్పట్లను పంపిణీ చేశారు.చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గిరిజనులకు ఈ సాయం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నివేశక్‌ప దీదీ పట్ల అవగాహన

ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ మండలం రంగపేట గ్రామంలో నివేశక్ దీదీ పట్ల గ్రామస్థులకు తపాలా అధికారులు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, సైబర్ మోసాలు,డిజిటల్ బ్యాంకింగ్ గూర్చి, మహిళలు సొంతంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకునేలా చేయడమే నివేశక్ దీదీ లక్ష్యమని మండల తపాలా అధికారులు పేర్కొన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ పెట్టం రాధ చంద్రశేఖర్ లను తపాలా అధికారులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తపాలా అధికారులు,గ్రామస్థులు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ట్రాన్స్‌కో 1535 యూనియన్ వైస్ చైర్మన్‌గా ప్రభుదాస్



**ప్రజాపక్షం/వీణవంక:** తెలంగాణ ట్రాన్స్‌కో 1535 యూనియన్ వైస్ చైర్మన్‌గా ఊట్ల ప్రభుదాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్‌కో 1535 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా మెట్టు జాషువా ఎన్నిక కాగా మండలంలోని ఎలుబాక గ్రామానికి చెందిన ఊట్ల ప్రభుదాస్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి కృషి చేసిన వ్యవస్థాపక అధ్యక్షుడు వజీర్, రాష్ట్ర నాయకుడు కల్లపు శ్రీనివాస్, రాష్ట్ర బివి జేఏసీ 1535 అధ్యక్షుడు చందర్‌సింగ్‌లకు ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఊట్ల ప్రభుదాస్ ప్రస్తుతం రామగుండం సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుదాస్ తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌కో 1535 యూనియన్ వైస్ చైర్మన్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/వీణవంక:**వీణవంక మండలంలోని మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, కొమ్మిడి రాకేష్‌రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, గట్టయ్య పాల్గొన్నారు.

# జిహాదీల దిష్టి బొమ్మ దహనం



**ప్రజాపక్షం/ముత్తారం:** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ దేశ వ్యాప్త నిరసనల పిలుపు మేరకు బంగ్లాదేశ్ లో జిహాదీల మతోన్మాదుల హత్యల చర్యకి నిరసన ర్యాలీ జిహాదీలు దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో విశ్వ హిందూపరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ హిందువుల పైన దాడులు మతోన్మాద చర్యలు సహించేది లేదు. మూర్ఖపు మతోన్మాద చర్యలని తిప్పి కొడతాం.బజరంగ్ దళ్ హిందువుల రక్షణకి ప్రాణ త్యాగానికైనా వెనుకాడేది. హిందు సంఘటనతో బుద్ధి చెప్పక తప్పదు మతోన్మాదం జిహాదీ ముస్లింల చర్యలకి తగిన గుణపాఠం చెప్పక తప్పదు బంగ్లాదేశ్ లో దీపు చంద్ర హత్య యావత్తు మతోన్మాద చర్యగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ భావిస్తున్నది.

# హైవేలో భూమి కోల్పోతున్న రైతులకు న్యాయం జరగాలి

## జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:** నేషనల్ హైవే 63 విస్తరణలో భాగంగా కల్లెడ గ్రామ రైతుల భూములు కోల్పోతున్న సందర్భంగా కబ్జాలో ఉన్న రైతులు పేర్లు రాకుండా ఓనర్ నాట్ ఐడెంటిఫైడ్ అని రావడంతో తమకు అన్యాయం జరిగిందని అని కల్లెడ గ్రామ రైతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలిసి వారి సమస్యను తెలుపగా స్పందించిన ఎమ్మెల్యే జగిత్యాల ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ మధుసూదన్ కలిసి వారి సమస్యను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వివరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామ రైతులకు సంబంధించిన భూములు నేషనల్ హైవే 63 విస్తరణలో కోల్పోతున్న సందర్భంగా కబ్జాలో ఉన్న రైతులు పేర్లు రాకాపోవడంతో తమకు అన్యాయం జరిగింది అని కల్లెడ గ్రామ రైతులు తమను కలిసి వారి సమస్యను తెలిపారని వెంటనే జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ను కలిసి కల్లెడ గ్రామ రైతులకు నేషనల్ హైవే 63లో భూములు కోల్పోతున్నవారి ఓనర్ నాట్ ఐడెంటిఫైడ్ అని వచ్చిన వాటికి తిరిగి రీ సర్వే నిర్వహించి అర్హులైన భూమి కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అర్.డి.వో మధుసూదన్ ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగోత్రి పరశురామ్ గౌడ్, సీనియర్ నాయకులు మహేశ్వర్ రావు, నాయకులు హరి కిషన్ రావు, రాజన్న, రైతులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజలింగు మరణం సమాజానికి తీరని లోటు

## సమాజంలో మంచి పేరు ఉన్న వ్యక్తి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి,అంతటి రాజలింగు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి రాజలింగు గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. రాజలింగు గౌడ్ మంచి పేరు, గౌరవం సంపాదించుకున్న వ్యక్తి అని మంత్రి పేర్కొన్నారు. వారి మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**సుల్తానాబాద్:**పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి సుల్తానాబాద్ మాజీ ఉపసర్పంచ్ అంతటి రాజలింగు గౌడ్ మరణం సమాజానికి తీరని లోటని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు అన్నారు.అంతటి రాయలింగు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి రాజలింగు గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.రాజలింగు గౌడ్ సమాజంలో మంచి పేరు, గౌరవం సంపాదించుకున్న వ్యక్తి అని మంత్రి పేర్కొన్నారు.వారి మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన కోలా అనిల్ కాక కుటుంబ వీరాభిమాని తాత రాజాం ఇటీవల పరమపదించగా, కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి రాజాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట కాంగ్రెస్ నాయకులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి రూ. 50 వేల విరాళం

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది పాదం తిరుపతి గ్రామ అభివృద్ధి కొరకు తన వంతు సహాయంగా రూ. 50 వేలు విరాళంగా అందజేసి గ్రామస్తుల మన్ననలను పొందాడు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా ముదాం గౌతమి జానారెడ్డి గెలుపొందగా బుధవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గా ముదాం గౌతమి జానారెడ్డి ,పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కొరకు చొరవ చూపుతూ పాదం తిరుపతి తన తల్లిదండ్రులు కీ. శే పాదం రాజవ్వ, రాజయ్య జ్ఞాపకార్థం రూ. 50 వేల చెక్కును సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డికి నూతన పాలక వర్గానికి అందజేశారు .ఎంతో సహృదయంతో గ్రామ అభివృద్ధికి 50వేలు విరాళంగా ఇచ్చిన న్యాయవాది పాదం తిరుపతి దంపతులను గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం తో పాటు గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి,రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఐలయ్య, ఉప సర్పంచ్ మామిడిపల్లి శ్రీమతి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.



# నూతన పాలకవర్గానికి సన్మానం



**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామ పంచాయితీ ఆవరణలో బుదవారం సారంగాపూర్ బీర్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, వాసవి మాత ఆలయ ఫౌండర్, చైర్మన్ మర్యాల రాజన్న ఆద్వర్యంలో నూతన సర్పంచ్ కోలపాక రాధ రాజు, ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, వార్డు సభ్యులు తేలు విజయ, దొంగ జ్యోతి, ముద్దం చిరంజీవి, మంగళపల్లి లచ్చం, తోట మల్లయ్యలను ఘనంగా సన్మానించారు. అలాగే సారంగాపూర్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులకు మర్యాల రాజన్న 10వేల రూ.లు, నూతన పాలక మండలి 5వేల రూ.లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్యాల లక్ష్మణ్, మర్యాల శేఖర్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు బొడ్డుపల్లి శేఖర్, గ్రామ పంచాయితీ సిబ్బంది శ్రీకాంత్, దొంగ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాల ఈత పోటీలకు కంకణాల స్వరణ్, భువన్ ఎంపిక

**ప్రజాపక్షం/కరీంనగర్ :** ఈనెల 27 నుంచి 29 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించనున్న దక్షిణాది రాష్ట్రాల ఈత పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కంకణాల స్వరణ్ అర్హత సాధించారు. ఈనెల 8, 9 తేదీలలో ఆదిలాబాద్‌లో తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో బాలుర విభాగంలో గ్రూప్ వన్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో స్వరణ్ రాణించి సిల్వర్ మెడల్ ని సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలలో రాణించడంతో స్వరణ్ ను సౌత్ జోన్ లెవెల్ క్రీడలకు క్రీడా శాఖ అధికారులు ఎంపిక చేశారు. అదే విధంగా వాటర్ పోలో జట్టుకు భువన్ ఎంపిక కావడం జరిగింది.

# విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విధ్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని పాఠశాల నిర్వాహకులు వీరయ్య, ప్రధానోపాధ్యాయులు మహేజ తెలిపారు. వేదికపై పిల్లలు నృత్య, గానాలతో అందరనీ అలరించారు. క్రిస్మస్ ప్రత్యేకత, ఏసుక్రీస్తు పుట్టుక గురించి విధ్యార్థులకు వివరించారు.

# ఐవివై పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**నగరంలోని సీతారాంపూర్‌లోని ఐవివై పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వ్యవస్థాపకుడు పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, ప్రిన్సిపల్ కోలమాలతి వేడులను ప్రారంభించారు. పసుల మహేష్ క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రేమ సేవ దానం ఐక్యత వంటి విలువలను అందరికీ గుర్తుచేసే పవిత్రమైన సంధర్బమని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మ ఒక గొప్ప సందేశం ఇస్తుందని విధ్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల అసెంబ్లీ ప్రాంగణంలో విధ్యార్థులు సాంటా క్లాస్ వేషధారణలో నృత్యాలు క్రిస్మస్ క్యారల్స్, పాటలు ప్రదర్శించి అందరినీ అలరించారు. విద్యార్థులు యేసు క్రీస్తు జననం గురించి అతడి జీవితం గురించి నాటికల ద్వారా (స్కిట్) ప్రేమ, సహాయ స్ఫూర్తి ఐక్యత వంటి క్రైస్తవ మత సందేశాలను విధ్యార్థులకు వివరించారు.



## వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం మండలవ్యాప్తంగా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారులు సూచించారు. బుధవారం పిట్లం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో 1200 గొర్రెలకు, 216 మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. రైతులు, జీవాల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచు మంజుల హన్మండ్లు, రైతులు, జీవాల పెంపకందారులు, పశువైద్య సహాయకురాలు సవిత, తదితరులు పాల్గొన్నారు

## జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలో గొర్రెలు, మేకలకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారిణ డా.ఎన్.శృతిలయ తెలిపారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుందని, వీటి వలన జీవాలలో నట్టల నివారణ జరగడమే కాకుండా వాటి ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామంలో 1426 గొర్రెలు, 1312 మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో ఈ మందులను అందిస్తామని జీవాల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ సర్పంచు ఏలే సుగుణమ్మ, ఉపసర్పంచు అనీస్‌పటేల్, గోపాలమిత్ర సిద్దయ్య, నందు, గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్‌ల్లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్:**రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రంగురంగుల వేషధారణలో చిన్నారులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# టింబర్ యార్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**శ్రీరాంపూర్ స్టోర్స్ టింబర్ యార్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏరియా స్టోర్ కాంట్రాక్టు గడువు ముగియడంతో 24 మంది కార్మికుల విధులను నిలిపివేశారని, దీంతో జనరల్ అసిస్టెంట్స్ మహిళా కార్మికులతో లారీలలో వచ్చే బరువైన సామాన్లు, యంత్రాలను దింపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక బరువుల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున టింబర్ యార్డులోని 24 మందిని రెండేళ్ల పాటు కాంట్రాక్టులో కొనసాగించాలని కోరారు. టింబర్ యార్డ్ లో పీస్ రేటెడ్ పద్ధతిలో పనిచేస్తున్న వారికి తక్కువ వేతనాలు వస్తున్నాయని, సింగరేణిలో ఎక్కడా లేని ఫిట్మెంట్ విధానం ఇక్కడ ఉండటం సరికాదని అన్నారు. పదవీ విరమణ దగ్గరగా ఉన్నందున వారికి బేసిక్ త్వరగా నిర్ధారణ చేసి న్యాయం చేయాలని యాజమాన్యాన్ని కోరారు. త్వరలో జనప్రసాద్ ఎస్ఆర్‌పి స్టోర్ పర్యటనలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు కలవేన శ్యామ్, గరిగే స్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, తిరుపతి రాజు, లాగల శ్రీనివాస్, విష్ణు ప్రసాద్, ఫిట్ కార్యదర్శి బుఖ్య రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దారుల్ అన్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ..

### యువ న్యాయవాదులకు సన్మానం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్:**దారుల్ అన్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ, యువ న్యాయవాదులకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కాగజ్‌నగర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్వమత పెద్దలు హాజరై సామాజిక ఐక్యతను చాటారు. ఫాదర్ మాతున్, జామియా మసీదు ఇమామ్ మౌలానా ఇంటిఖాబ్ ఆలం, ఆలయ పూజారి సంజయ్, గురుద్వారా గురు అమర్ సింగ్ హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ముహమ్మద్ అబ్దుల్ ముఫాసిల్, మహమ్మద్ సోహెల్ పాషా, సయ్యద్ లుక్మాన్ అహ్మద్ ఇటీవల న్యాయవిద్య పూర్తి చేసి హైకోర్టులో న్యాయవాదులుగా వృత్తిని ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అబ్దుల్ ముఫాసిల్.. కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షకీల్ కుమారుడు కావడం విశేషం. యువ న్యాయవాదులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దారుల్ అన్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ ముహమ్మద్ ముఫాఖం అహ్మద్, రాష్ట్ర చైర్మన్ డాక్టర్ అబ్దుల్ ఖుద్స్, రాష్ట్ర వైస్ చైర్మన్ హాఫీజ్ సయ్యద్ రిజ్వాన్, వైస్ ప్రెసిడెంట్ హాఫీజ్ ఎంఎ రియాజ్, మాజీ కౌన్సిలర్ శరత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్, ఇమామ్ ముహమ్మద్ సద్దాం, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్యామ్ రావు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి



**ప్రజాపక్షం/తిర్యాణి:**గ్రామాల అభివృద్ధికి సర్పంచులు తోడ్పాటు అందించాలని మాజీ ఎంఎల్‌ఎ ఆత్రం సక్కు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గెలిచిన సర్పంచులతో తిర్యాణిలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వప్రసాద్, జిల్లా నాయకులు అనిల్ గౌడ్ తో కలిసి ఆత్రం సక్కు హాజరయ్యారు. గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్రం సక్కు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు నమ్మారని, జిల్లాలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధే తమ ధ్యేయమని పేర్కొన్నారు. మండలంలో ప్రధాన రహదారి మరమ్మతుల కోసం మూడు కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గుండాల గ్రామంలో పంచాయతీ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. 30 ఏళ్ల పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ బలపరిచిన జుమ్మిడి కృష్ణ విజయం సాధించడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆసిఫాబాద్ కు రానున్నారని, మండల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. పంచాయతీల్లో ఉన్న సమస్యలను నివేదిక రూపంలో ఇవ్వాలని సర్పంచులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, సీనియర్ నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంగారావుపల్లిలో ఉచిత అంత్యక్రియలకు శ్రీకారం

### జిపి పక్షాన వృద్ధరాలి అంత్యక్రియలు



**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం శ్రీకారం చుట్టింది. బుధవారం గ్రామంలో లంక భూదమ్మ అనే వృద్ధురాలు మరణించగా జిపి పక్షాన ఉచితంగా ఆమె అంత్యక్రియలను నిర్వహించారు. గ్రామంలో ఎవరు మరణించినా గ్రామ పంచాయతీ పక్షాన ఉచిత అంత్యక్రియలు నిర్వహించడానికి జిపి పాలకవర్గం ఏకగ్రీవ తీర్మాణం చేస్తూ ఆమోదం తెలపడంతో గ్రామంలో వృద్ధురాలి మృతితో బుధవారం నుంచే ఉచిత అంత్యక్రియల కార్యక్రమం అమలులోకి వచ్చిందని పాలకవర్గం పేర్కొంది. గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు దహన సంస్కారాలకైన ఖర్చు మొత్తాన్ని మృతురాలి కుటుంభ సభ్యులకు అందించారు. సేవా కార్యక్రమాలతో గ్రామ పంచాయతీ పాలకవర్గం ముందుకు సాగాలనే సంకల్పంతో ఉచిత అంత్యక్రియల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సర్పంచ్ దాసరి శంకరయ్య వివరించారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం మానవత ధర్మంగా పాలకవర్గం భావించి ఈ కార్యక్రమం మొదలుపెట్టామని తెలిపారు.

## సీలింగ్ భూముల అక్రమ విక్రయాలపై విచారణ జరపాలి

**ప్రజాపక్షం/సిర్పూర్‌టి:**సీలింగ్ భూముల అక్రమ మార్పిడి విక్రయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు హైదరాబాద్ లోని భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ కు పిటిషన్ సమర్పించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలం లక్ష్మీపూర్ గ్రామ సర్వే నంబర్ 47లో ఉన్న భూములకు సంబంధించి స్థానికుడైన దుర్గం విక్రమ్ ఈ నెల 18న దరఖాస్తు అందజేశారు. గ్రామంలోని 14.08 ఎకరాల భూమిని ప్రభుత్వం గతంలో దొంగ్రి దుర్గయ్య, గోండు దావు, కారం అంకులి, సాన మల్లయ్య, పెర ఉషాలు అనే పేదలకు పంపిణీ చేసింది. అయితే వడ్డెట్టి నానయ్య అక్రమంగా తన పేరుపై పట్టాలు చేయించుకొని కోర్టు డిక్రీని ఆసరాగా చేసుకొని భూములను విక్రయించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీలింగ్ పరిధిలోకి వచ్చే ఈ భూములను ఎంఆర్‌ఒ నాళా కన్వర్షన్ చేయగా అభినయ్, కమలాకర్ లకు విక్రయించి ప్రస్తుతం రైస్ మిల్ నడుపుతున్నారని తెలిపారు. దీనిపై 2022లో ఆర్‌టిఐ చట్టం కింద ఆర్‌డిఒకు పిటిషన్ ఇవ్వగా ఆ ఫైల్ 2023 జనవరిలో జిల్లా కలెక్టర్ కు చేరినప్పటికీ పెండింగ్ లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు

## పొదుపుతోనే ఆర్థికాభివృద్ధి



**ప్రజాపక్షం/కౌటాల:**ఆర్థికంగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ క్షేత్రస్థాయి అధికారి వాసు సూచించారు. కౌటాల, ముత్తంపేట శాఖ పరిధిలోని అడేపల్లి, విరవెల్లి గ్రామాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. పంటల ద్వారా వచ్చే ఆదాయాన్ని బ్యాంకులలో భద్రపరుచుకుంటే సురక్షితంగా ఉండటంతో పాటు ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. పంట రుణాలను ఏడాదిలోపు చెల్లిస్తే ఏడు శాతం వడ్డీ ఉంటుందని, నాబార్డ్ ద్వారా మూడు శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని వివరించారు. రైతులందరూ రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ బీమా పథకాలను నమోదు చేసుకోవాలని సూచించారు. డిజిటల్ లావాదేవీలు జరిపేవారు తమ పాస్వర్డ్ ఎవరికీ తెలియజేయకూడదని, సిఎస్పి సెంటర్ల ద్వారా వేలిముద్రల సాయంతో లావాదేవీలు చేసుకోవచ్చని తెలిపారు. టిజిబి దిశ యాప్ ద్వారా చరవాణిలో ఖాతా తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, మహిళా సంఘాల సభ్యులు, ఖాతాదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని వాహనాల సీజ్..

### 31 వరకు నాకాబందీ : సిఐ శ్రీనివాస్

**ప్రజాపక్షం/బెల్లంపల్లి:**బెల్లంపల్లి పట్టణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించారు. సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను తనిఖీల్లో భాగంగా స్వాధీనం చేసుకున్నారు.



మంగళవారం ఏడు ద్విచక్ర వాహనాలు, బుధవారం తొమ్మిది ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఆటోను సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ నెల 31 వరకు ప్రతి రోజూ పట్టణంలో నాకాబందీ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా పత్రాలు వెంట ఉంచుకోవాలని, సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా తిరగకూడదని సూచించారు. తాగి వాహనం నడిపితే పది వేల రూపాయల వరకు జరిమానా, జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## నూతన సర్పంచ్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/రెబ్బన:**రెబ్బన మండలంలోని రాజారాం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పుదారి లక్ష్మి పురుషోత్తంను పూర్వ ఉపాధ్యాయులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి గెలిపించిన రాజారాం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎరువోతుల శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు ఓరగంటి గణేష్, పూర్వ ఉపాధ్యాయులు సోమశేఖర్, రాజశేఖర్, స్నేహితులు పాల్గొన్నారు.

